బాధిత కుటుంబాలకు బిగాల పరామర్శ

వేణు కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిగాల

ఖలీల్‌వాడి, నవంబర్ 18 : నగరంలో పలు బాధిత కుటుంబాలను అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా సోమవారం పరామర్శించారు. వడ్డీ వ్యాపారుల దౌర్జన్యం, వికృత చేష్టలకు భయపడి న్యాల్‌కల్ ప్రాంతానికి చెందిన ఓ కుటుంబంలోని వేణు (60), కూతురు అపర్ణ (25) పదిరోజుల క్రితం బాసర గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకోగా.. జాలర్ల చొరవతో భార్య అనురాధ సురక్షితంగా ప్రాణాలతో బయటపడింది. ఈ మేరకు అనురాధను వారి కుటుంబ సభ్యులను బిగాల పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. వడ్డీ కోసం దౌర్జాన్యానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులతో మాట్లాడుతామన్నారు.

17వ డివిజన్ కార్పొరేటర్ మాయవర్ సవిత భర్త రాజు ఇటీవల మృతి చెందగా.. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే మాజీ కార్పొరేటర్ బొబ్బిలి మురళి తండ్రి ఇటీవలే మరణించంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. బిగాల వెంట మేయర్ దండు నీతూకిరణ్ , బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు సత్యప్రకాశ్, సూదం రవిచందర్, పరమేశ్, పంచరెడ్డి సురేశ్, సంపత్, బాల్‌దాస్, కాలభైరవ శ్రీను, గాండ్ల లింగం, చింతకాయల రాజు, ప్యాట సంతోష్, విఠల్, మధుకర్ ఉన్నారు.

నగరంలో నూతనంగా నిర్మించిన పద్మశాలీ కల్యాణ మండపాన్ని మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా సందర్శించి, సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన రూ. కోటీ 50 లక్షల నిధులతో నిర్మించిన మండపం శుభాకార్యాలు, సమావేశాలకు వేదికగా నిలుస్తుందన్నారు.

చందూర్ శివారులో చిరుత సంచారం

చందూర్, నవంబర్ 18: చందూర్ శివారులో చిరుత సంచారం కలకలం రేపింది. సోమవారం చిరుత పులిని చూసిన రైతులు, పశువుల కాపరులు అటవీ అధికారులకు సమాచారం అందించారు. చందూర్, ఘన్‌పూర్ అటవీ ప్రాంతంలో చిరుత పులుల ఆనవాళ్లు గతంలో గుర్తించామని అటవీ రేంజ్ అధికారి గంగాధర్ తెలిపారు. రాత్రి వేళ పశువులపై దాడి చేసిన ఘటనలు ఉన్నాయని, ప్రజలు రాత్రి వేళ శివారు ప్రాంతాలకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

తైక్వాండో జాతీయస్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక

మెడల్స్ సాధించిన విద్యార్థులతో ఇంటర్ విద్యాధికారి

ఖలీల్‌వాడి, నవంబర్ 18 :జిల్లాకు చెందిన ముగ్గురు విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ తైక్వాండో అండర్-19 విభాగంలో జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి టి. రవికుమార్ తెలిపారు. సంగారెడ్డిలో ఈనెల 16, 17వ తేదీల్లో 68వ రాష్ట్రస్థాయి తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ పోటీలు నిర్వహించగా.. జిల్లా విద్యార్థులు మూడు బంగారు , మూడు వెండి, మూడు కాంస్య పతకాలు సాధించారని పేర్కొన్నారు. పతకాలను సాధించిన విద్యార్థులను తన కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు.

టీజీ టెట్ ఎడిట్ ఆప్షన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఖలీల్‌వాడి, నవంబర్ 18 : టీజీ టెట్- 2024కు సంబంధించి ఎడిట్ ఆప్షన్ ఇచ్చినట్లు డీఈవో అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు ఈ నెల 22 వరకు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. www.schooledu.telangana.gov.in లో సరి చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఏమైనా సాంకేతిక సమస్య తలెత్తితే 7032901383, 9000756178 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మెడిసిన్ సరఫరా కోసం టెండర్లకు ఆహ్వానం

ఖలీల్‌వాడి, నవంబర్ 18 : జిల్లా ప్రభుత్వ దవాఖానలో మెడిసిన్ సరఫరా కోసం టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండేండ్ల కాలపరిమితికి డ్రగ్స్, మెడిసిన్, మెటీరియల్స్,శస్త్రచికిత్స వస్తువులు తదితర వాటి సరఫరా కోసం అర్హత కలిగిన తయారీదారి/అధీకృత డీలర్లు/నమోదిత సంస్థల నుంచి టెండర్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. రూ.5 వేలు డీడీ చెల్లించి దరఖాస్తులను ఈనెల 19 నుంచి 27 లోగా ప్రభుత్వ దవాఖాన కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

మహిళా సమాఖ్య సమావేశం

ఇందల్వాయి, నవంబర్ 18 : మండలకేంద్రంలో మహిళా సమాఖ్య సమావేశాన్ని ఏపీఎం సువర్ణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. వివిధ గ్రామాల్లోని మండల సమాఖ్య భవనాల మంజూరు, సంఘంలో లేని మహిళలను చేర్పించుట, ప్రతి గ్రామంలో దివ్యాంగులను గుర్తించి సంఘాలుగా ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఏపీఎం మాట్లాడుతూ.. మహిళలకు ప్రమాదబీమా కింద రూ.10 లక్షల ఇన్సూరెన్స్, లోన్ బీమా, సురక్ష బీమా, మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేస్తూ రుణాలు మంజూరు చేస్తున్నారని, సోలార్ ఏర్పాటు, కోళ్ల పెంపకం, పాల ఉత్పత్తి తయారీ వస్తువులు, పాడిగేదెలు, పిండి గిర్నీలు ఎంటర్‌ప్రైజెస్‌లు, బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలు, వడ్డీ లేని రుణాలు ఇస్తున్నారని తెలిపారు. అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

అధికారులకు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదేశం

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

కంఠేశ్వర్, నవంబర్ 18: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 90 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, ట్రెయినీ కలెక్టర్ సంకేత్‌కుమార్, ఇన్‌చార్జి డీపీవో శ్రీనివాస్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేజీబీవీ టీచర్‌పై చర్యలు తీసుకోవాలి

మాక్లూర్‌లోని కేజీబీవీలో బంగారు గొలుసు పోయిందని విద్యార్థిని మంత్రగాడి దగ్గరికి తీసుకెళ్లిన టీచర్ గౌతమిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేశ్, నగర అధ్యక్షుడు అషూర్, నాయకులు సృజన్, శివకుమార్ ఉన్నారు.

నల్లవెల్లిలో రైతుశిక్షణ కేంద్రానికి శంకుస్థాపన

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఇందల్వాయి, నవంబర్ 18 : మండలంలోని నల్లవెల్లి గ్రామ సొసైటీలో రూ. 65 లక్షల సహకార సంఘ నిధులతో నిర్మించే రైతు శిక్షణ కేంద్రానికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ. 22 కోట్లతో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు, రైతుల శ్రేయస్సే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. బీజేపీ తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నదన్నారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసమే సామాజిక కులగణన చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఐడీసీఎంఎస్ చైర్మన్ తారచంద్‌నాయక్, డీసీసీ చైర్మన్ కుంట రమేశ్, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, డీసీసీ ప్రధానకార్యదర్శి భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మునిపల్లి సాయారెడ్డి, ఇమ్మడి గోపి, చైర్మన్లు శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

కంఠేశ్వర్, నవంబర్ 18: రాష్ట్రంలో ప్రజాపాలన ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. ప్రజాపాల విజయోత్సవాల్లో భాగంగా ఈనెల 20న జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో సాయంత్రం 6 గంటలకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో ప్రజా కళా యాత్ర నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల అధికారులతో సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, మెప్మా పీడీ రాజేందర్, డీపీఆర్వో పద్మశ్రీ, అధికారులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలి

డిచ్‌పల్లి, నవంబర్ 18 : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ - టీయూ శాఖ ప్రతినిధులు కోరారు. టీయూలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, టీయూ శాఖ సెక్రటరీ సమీర్ మాట్లాడారు. ఏండ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ బకాయిలు సుమారు రూ. 7,800 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్నా బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్లు ఇవ్వబోమని విద్యార్థులను ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. ఉద్యోగావకాశాలు వచ్చినా సర్టిఫికెట్లు లేని కారణంగా విద్యార్థుల పరిస్థితి ఇబ్బందికరంగా మారిందని అన్నారు. వెంటనే స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని కోరారు. ఎస్ఎఫ్‌డీకో-కన్వీనర్ మోహన్, యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ అక్షయ్, లెనిన్, నవీన్, రోహన్, శ్రీను పాల్గొన్నారు.

బేస్‌బాల్ పోటీలో జిల్లా జట్లకు బంగారు పతకాలు

ట్రోఫీ అందుకుంటున్న జిల్లా జట్ల సభ్యులు

కంఠేశ్వర్, నవంబర్ 18 : నిర్మల్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈనెల 16 నుంచి 18 వరకు నిర్వహించినరాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో జిల్లా బాలికల జట్టు ఫైనల్ మ్యాచ్‌లో ఆదిలాబాద్ జట్టుపై 0-7 పరుగుల తేడాతో విజయం సాధించింది. బాలుర జట్టు ఫైనల్ మ్యాచ్‌లో ఆదిలాబాద్ జట్టుపై 1-6 పరుగుల తేడాతో విజయం సాధించి, బాలబాలికల జట్లు బంగారు పతకాలు అందుకున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నాగమణి తెలిపారు. కార్యక్రమంలో బేస్‌బాల్ టోర్నమెంట్ అబ్జర్వర్ మార్కంటి గంగామోహన్, జట్టుకు కోచ్ మేనేజర్లుగా రాజ్‌కుమార్, నరేశ్, ఎం.సుజాత, సంతోష్ వ్యవహరించారు.

సంక్షిప్తంగా..

- **మద్యం దుకాణాలు బంద్:** పొతంగల్, నవంబర్ 18 : మండల కేంద్రంలో మద్యం దుకాణాలను బంద్ చేశారు. మహారాష్ట్రలో ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్ర సరిహద్దు నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మద్యం దుకాణాలను బంద్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 20 వరకు బంద్ ఉంచాలని, మళ్లీ కౌంటింగ్ రోజున(ఈ నెల 23) బంద్ చేయాలని పేర్కొన్నారు.
- **శిల్పారామంలో భారీ కలం ప్రదర్శన :** సుభాష్‌నగర్, నవంబర్ 18 : ప్రపంచంలో అతి పెద్ద భారీ కలంగా 2016లో గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకున్న భారీ బాల్ పాయింట్ పెన్నును ఈనెల 21 నుంచి 24 వరకు హైదరాబాద్ శిల్పారామంలో లోకమంథన్ భాగ్యనగర్ - 2024 ప్రదర్శిస్తున్నట్లు కలం రూపకర్త ఎంఎస్. ఆచార్య తెలిపారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్ గీతాభవనం ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడారు.
- **మిమిక్రీ కళా సెమినార్‌లో జిల్లావాసులు:** సుభాష్‌నగర్, నవంబర్ 18: మిమిక్రీ ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మాదాపూర్ సీసీ ఆర్ట్ కళావేదికపై రెండు రోజులు నిర్వహించిన మిమిక్రీ కళా సెమినార్‌లో జిల్లాకు చెందిన సీనియర్ మిమిక్రీ కళాకారుడు శంకర్, యువకళాకారులు దీక్షిత్, రాజు పాల్గొని ప్రదర్శన ఇచ్చారు. తిలకించిన కార్యక్రమ నిర్వాహకులు, మావా ప్రెసిడెంట్ జి.వి.ఎన్ రాజు, వైస్ ప్రెసిడెంట్ మిమిక్రీ శివారెడ్డి, సెక్రటరీ జబర్దస్త్ రాంకింగ్ రాకేశ్ తదితరులు జిల్లా కళాకారులను అభినందించి సన్మానించారు.
- **ఎన్యుమరేటర్ బ్లాక్‌ల పరిశీలన:** ధర్పల్లి, నవంబర్ 18 : మండలంలో కొనసాగుతున్న కులగణన సర్వేకు సంబంధించిన ఎన్యుమరేటర్స్ బ్లాక్‌లను ఎంపీడీవో బాలకృష్ణ సోమవారం పరిశీలించారు. మండలకేంద్రంలోని పలు కాలనీల్లో పర్యటించి, ఎన్యుమరేటర్లకు కేటాయించిన ఇంటింటి సర్వే ఎంతవరకు పూర్తయిందో పరిశీలించారు. ఎంపీడీవో వెంట ధర్పల్లి కార్యదర్శి శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపీవో తదితరులు ఉన్నారు.
- **యూనిఫామ్స్, టై, బెల్ట్, పుస్తకాల పంపిణీ:** డిచ్‌పల్లి, నవంబర్ 18 : మండలంలోని ఘన్‌పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డీఈవో అశోక్ యూనిఫామ్స్, టైలు, బెల్టులు, ఐడీ కార్డు, హ్యాండ్ రైటింగ్ బుక్కులను సోమవారం పంపిణీ చేశారు. స్కూల్ యూనిఫామ్‌లకు హెచ్ఎం ఆనంద్ స్నేహితుడు రూ.40 వేలు ఇచ్చారని ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులకు ఈ పాఠశాల ఇరుకుగా ఉన్నదని, ప్రైమరీ పాఠశాల షిఫ్ట్ చేయాలని కోరుతూ ఉపాధ్యాయులు డీఈవోకు మెమోరాండం అందజేశారు. అంతకుముందు డీఈవోను సన్మానించారు.
- **టీయూలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలి:** డిచ్‌పల్లి, నవంబర్ 18 : టీయూలో ఖాళీగా ఉన్న సీట్లను స్పాట్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలని పీడీఎస్‌యూ - టీయూ నాయకుడు రవీందర్ డిమాండ్ చేశారు. టీయూలోని బాయ్స్ హాస్టల్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. టీయూలో ప్రతి ఏడాది వందల సంఖ్యలో సీట్లు ఖాళీగా మిగిలిపోతున్నాయని, పేద విద్యార్థులు యూనివర్సిటీ విద్యకు దూరమవుతున్నారని అన్నారు. ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసి, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. నాయకులు హన్మాండ్లు, రాకేశ్; వెంకన్న, కార్తీక్, రవీంద్రనాథ్, ప్రభాస్, తరుణ్, గౌతంరాజ్ పాల్గొన్నారు.
- **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం:** కంఠేశ్వర్, నవంబర్ 18 : వినాయక్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని టౌన్ 3 ఏడీ వీరేశం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమాన్ జంక్షన్, ఓల్డ్ హౌసింగ్ బోర్డు కాలనీ, 100 ఫీట్స్ రోడ్డు, ఐపీఎస్ స్కూల్ ఏరియా, గూడెం, తుల్జాభవన్, సాయికృపనగర్, యోగేశ్వర్‌కాలనీ, ఇంద్రాని స్కూల్, దత్తాత్రేయ ఆలయ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.
- **పీడీఎస్ బియ్యం పట్టివేత:** వినాయక్‌నగర్, నవబంర్ 18: జిల్లా కేంద్రంలోని ఐటో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గోదాంపై సోమవారం పోలీసులు దాడి చేశారు. గోదాంలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యం బస్తాలను గుర్తించారు. స్థానిక మహమ్మదీయ నగర్ కాలనీలోని గోదాంపై దాడి చేయగా.. సుమారు 40 బస్తాల పీడీఎస్ బియ్యం గుర్తించి వాటిని సీజ్ చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

సంబురాలను విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం

మోర్తాడ్/ఏర్గట్ల, నవంబర్ 18: డ్వాక్రా మహిళలకు కల్పిస్తున్న ప్రత్యేక సౌకర్యాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహించనున్న ఇందిర మహిళాశక్తి సంబురాలను విజయవంతం చేయాలని ఐకేపీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కమ్మర్‌పల్లి ఏపీఎం కుంట గంగాధర్ అన్నారు. వచ్చే నెల 9 వరకు నిర్వహించనున్న ఈ సంబురాల్లో సంఘ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కమ్మర్‌పల్లి ఐకేపీ కార్యాలయంలో సోమవారం సంఘసభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతనంగా వ్యాపారాలు ఏర్పాటు చేసుకునే వారికి రుణ పరిమితిని రూ.5లక్షల వరకు పెంచినట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించిన వడ్డీరాయితీ డబ్బులు మహిళాసంఘాల ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళ మహిళా సంఘాల్లో సభ్యురాలిగా చేరాలని సూచించారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రోజారాణి, కార్యదర్శి వాసవి, సీసీలు రవీందర్, భాగ్యలక్ష్మి, అలేఖ్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల మండల కేంద్రంలో..

ఏర్గట్ల మండల కేంద్రంలో మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు వసంత అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో ఏపీఎం శ్యామ్, సీసీలు నవీన్, సంతోష్, అకౌంటెంట్ సుప్రియా, అన్ని గ్రామాల మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad agreed to accord Loan to Borrower: **Mahaveer Mali** S/o Chetnaram Mali, Age 23 Yrs, Occ: Business, R/o H.No.7-5-36, Station Road, Nizamabad mortgage of the schedule referred property of **Mali Chetnaram** (Co-Borrower). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **6 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

The Existing RCC Roofed Portion in the Second Floor only First Portion (Part) admesuring 606.31 Sq.Feet including common area and facilities with undivided share of land measuring 22.00 Sq.Yds or 18.39 Sq.Mtrs, out of 572.16 Sq.Yds constructed in Open land bearing Part of New Municipal No.7-6-140, vide Assessment No.1046018112 and corresponding to Part of Old Municipal No.7-6-554, situated in Ward No.7, Block No.6 at Kishan Gunj, Nizamabad within the limits of Municipal Corporation, Nizamabad, Regn.Sub Dist Nizamabad and Regn.Dist.**Bounded by: North::** Open to Sky, **South::**Balcony, **East::** 7.-3" Passage and House of Mali Fulli Devi, **West::** Open to Sky

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

బాలరత్న పురస్కారానికి ఏర్గట్ల విద్యార్థిని ఎంపిక

శ్రీనిధి

ఏర్గట్ల, నవంబర్ 18: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రీనిధి బాలరత్న పురస్కారానికి ఎంపికైనట్లు గెజిటెడ్ హెచ్ఎం కొమరగిరి కృష్ణాచారి, తెలుగు పండితుడు ప్రవీణ్ శర్మ సోమవారం తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన కమలాకర మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ జాతీయ స్థాయిలో నిర్వహించిన సాహిత్య పోటీల్లో ప్రతిభ చూపి బాలరత్న, బాల ప్రతిభ పురస్కారానికి ఎంపికైనట్లు తెలిపారు. శ్రీనిధి కరాటేలో ఇప్పటికే బ్లాక్‌బెల్ట్ సాధించిందని, సాహిత్యంలోనూ ప్రతిభ చూపిస్తోందని అన్నారు. ఉపాధ్యాయులు అభినందించారు. హైదరాబాద్‌లోని శ్రీకృష్ణ దేవరాయల తెలుగుభాషా నిలయంలో మంగళవారం బాలరత్న, బాలప్రతిభ పురస్కారం అందుకుంటుందని తెలిపారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

మగ్గిడి విజ్ఞత

ఆర్మూర్‌టౌన్,నవంబర్18: జాతీయ వాలీబాల్ పోటీలకు మండలంలోని మగ్గిడి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు హెచ్ఎం హరిత సోమవారం తెలిపారు. డిసెంబర్ మొదటి వారంలో వారణాసిలో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థిని పాల్గొంటుందని తెలిపారు. విజ్ఞతను అభినందించారు.

రెండురోజుల్లో పైప్ లైన్‌ను తొలగించాలి

కబ్జాదారుడు అఫ్రోజ్‌తో మాట్లాడుతున్న ఎంపీవో రామకృష్ణ

నవీపేట, నవంబర్ 18: మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో పోస్టాఫీస్ స్థలాన్ని కబ్జా చేసి వేసిన పైప్‌లైన్‌ను తొలగించాలని కబ్జాదారుడు అఫ్రోజ్‌కు ఎంపీవో రామకృష్ణ సూచించారు. అక్రమంగా పైప్‌లైన్ వేసిన స్థలాన్ని జీపీ సిబ్బందితో కలిసి ఎంపీవో సోమవారం పరిశీలించారు. ఇంటి మురికి నీటిని డ్రైన్‌లో వదిలి పెట్టేందుకు పోస్టాఫీస్ స్థలంలో అఫ్రోజ్ రెండు రోజుల క్రితం జేసీబీతో గుంతను తవ్వి పైప్‌లైన్ వేశాడు. జీపీ సిబ్బంది వెళ్లి పనులను అడ్డుకున్న విషయం తెలిసిందే.. స్థానికులు ఇన్‌చార్జి డీపీవో శ్రీనివాస్‌కు మరో సారి ఫిర్యాదు చేయడంతో ఎంపీవో వెళ్లి పరిశీలించారు. రెండు రోజుల్లో పైప్ లైన్‌ను తొలగించాలని, లేనిచో నిబంధనల మేరకు తామే తొలగిస్తామని కబ్జాదాడికి చెప్పారు. గతంలో అంగడి బజార్‌లో పోస్టాఫీస్ నిర్మాణానికి స్థానిక జీపీ 777 చదరపు గజాల స్థలాన్ని కేటాయించినట్లు సబ్‌పోస్టు మాస్టర్ రంజిత్ శర్మ పేర్కొన్నారు. ఎంపీవో వెంట జీపీ కార్యదర్శి రవీందర్‌నాయక్, జీపీ సిబ్బంది రమేశ్ ఉన్నారు.

నెమలిని చంపిన నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

మృతి చెందిన నెమళ్లు

నవీపేట, నవంబర్ 18: నెమలిని చంపి కూరవండేందుకు సిద్ధంచేస్తున్న నిందితుడిని సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిజామాబాద్ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ సంజీవ్‌గౌడ్, సెక్షన్ ఆఫీసర్ జాహూర్ ఉల్ హుక్, స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని కమలాపూర్ శివారులో గ్రామానికి చెందిన యానాది శ్రీనివాస్ సోమవారం ఉదయం కట్టెలు కొట్టడానికి గ్రామ సమీపంలోని చెరువు కట్ట శివారుకు వెళ్లాడు. సమీపంలో రెండు నెమళ్లను పట్టుకున్న నిందితుడు ఈకలు తొలగించి మంటలో కాల్చుతుండగా మహంతం గ్రామస్తులు గమనించి డయల్ 100కు కాల్ చేశారు. ఎస్సై వినయ్ ఫారెస్టు అధికారులకు సమాచారం అందించడంతోపాటు ఇద్దరు స్థానిక పోలీసులను ఘటన స్థలానికి పంపించారు. ఫారెస్టు అధికారులు ఘటన స్థలానికి చేరుకొని ఆరా తీశారు. తాను నెమళ్లను వేటాడి చంపలేదని విష పూరితమైన పదార్థాలు తిని అవి మృతి చెంది ఉన్నాయని యానాది శ్రీనివాస్ చెప్పాడు. నిందితుడిని అదుపులోకి తీసుకొని రెండు నెమళ్ల కళేబరాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా పశు వైద్యాశాలకు తరలించినట్లు ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ సంజీవ్‌గౌడ్ పేర్కొన్నారు. నెమళ్ల మృతికి కారణాలు తెలిసిన తర్వాత నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేస్తామని అన్నారు.

మాక్లూర్‌లో మల్లన్నదేవుని ఉత్సవాల్లో భాగంగా యాదవులు సోమవారం మల్లన్నదేవుని కల్యాణం నిర్వహించారు. ముందుగా గ్రామం నుంచి ఆలయానికి బోనాలతో వెళ్లి నైవేద్యాలు సమర్పించారు. - మాక్లూర్, నవంబర్18

సర్వేను త్వరగా పూర్తిచేయాలి

మోర్తాడ్, నవంబర్ 18: ఇంటింటి సర్వేను త్వరగా పూర్తి చేయాలని కమ్మర్‌పల్లి ఎంపీడీవో రా